క్లుప్తంగా

మత్స్యరూపం మహిమాన్వితం

సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, రైల్వే స్టేషన్ రోడ్డులోని అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. గోత్ర నామాలతో అభిషేకాలు నిర్వహించారు. వడ్డవల్లిలో శ్రీవారికి మత్స్య అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి కృపకు పాత్రులయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఐఏఎల్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



సత్తెనపల్లి: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్)-2024 సంవత్సర కోర్టు క్యాలెండర్, డైరీని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి కోర్టు హాల్లో శనివారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్ మాట్లాడుతూ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్ కుమార్ సౌజన్యంతో క్యాలెండర్లు, డైరీలు రూపొందించి రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లు, న్యాయవాదులకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి క్యాలెండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, ఏజీపీ బాల్ షైదా, సీనియర్ న్యాయవాదులు అంకాళ్ల వెంకటేశ్వర్లు, కె.హరిబాబు, జి.అజయ్‌కుమార్, ఎస్.వెంకటేశ్వర్లు, అమర్ నాయక్, కోటేశ్వరరావు, వి.పాపారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లుల చెల్లింపులకు అవకాశం

సత్తెనపల్లి: పట్టణంలోని గుంటూరు రోడ్డులో ఉన్న సబ్ స్టేషన్ ప్రాంగణంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయం (ఈఆర్వో)లో, ఐదు లాంతర్ల సెంటర్‌లోని వేణుగోపాలస్వామి దేవాలయ కౌంటర్లలో ఆదివారం కూడా విద్యుత్ బిల్లుల చెల్లించవచ్చని సత్తెనపల్లి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. క్రోసూరు, అచ్చంపేట, ముప్పాళ్ళ, సత్తెనపల్లి రూరల్ మండలాల్లో విద్యుత్ బిల్లులు యథావిధిగా చెల్లించవచ్చని తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

క్రోసూరు: భార్య కనపడటం లేదని పోలీసు స్టేషన్‌లో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి.నరసింహులు శనివారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. బెల్లంకొండ మండలం మాచాయపాలేనికి చెందిన రొయ్యల అరుణకు తన బావ రొయ్యల రాజగోపాల్‌తో ఏడు నెలల క్రితం వివాహం అయ్యింది. శుక్రవారం భార్యాభర్తలు క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో ఉన్న కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వద్దకు వచ్చారు. తాను బ్యాంకులోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి తన భార్య కనబడలేదని రాజగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాయుడుగోపికి మూడు 'నందులు'



అమరావతి: రంగస్థలంపై నటుడిగా, దర్శకుడు, రచయితగా లక్షలాది మంది అభిమానులు ఉన్న నాయుడు గోపి మూడు నంది అవార్డులు అందుకున్నారు. ఆయనది మండలంలోని ఎండ్రాయి గ్రామం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలు నిర్వహించారు. నాటిక విభాగంలో ఉత్తమ రచయిత, ఉత్తమ దర్శకుడుతో పాటు గంగోత్రి సంస్థ తరఫున మూడు నంది అవార్డులను కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నాయుడుగోపి మాట్లాడుతూ 45 ఏళ్ల ప్రస్థానంలో రెండు వేలకు పైగా పౌరాణిక, సాంఘిక నాటకాలు ప్రదర్శించినట్లు చెప్పారు. గంగోత్రి సంస్థ స్థాపించి ఈ సంస్థ ద్వారా ఔత్సాహికులైన యువకులను సమాజానికి ఉపయోగపడే ఉత్తమ నటులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తన జీవితం నాటకానికే అంకితమని చెప్పారు. జీవించి ఉన్నంత వరకు నాటకాలలో నటిస్తూనే ఉంటానన్నారు. నాయుడు గోపికి మూడు నంది అవార్డులు రావటంపై ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపీపీ మేకల హనుమంతరావు, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కోట హరిబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు ఈదర్పుగంటి కరుణకుమారి, క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిభ నిరూపించుకునే వేదిక 'ఆడుదాం-ఆంధ్రా'



ధూళిపాళ్లలో బ్యాటింగ్ చేస్తున్న ఎంపీడీఓ..



నందిగామలో ఉత్సాహంగా క్రికెట్ మ్యాచ్..



భట్లూరులో వాలీబాల్ మ్యాచ్..



నకరికల్లు పాఠశాలలో బాలికల క్రికెట్ మ్యాచ్

- మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి
- హోరాహోరీగా సాగుతున్న క్రీడా పోటీలు
- వార్డులు, పల్లెల అంతటా క్రీడా సంబరాలు



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ షీల్డ్ అందుకుంటున్న లోకా మాధవ



ఊటుకూరులో మహిళా కబడ్డీ..



లక్కరాజుగార్లపాడులో ఖోఖో కూత..



బ్యాడ్మింటన్ ఆడుతున్న దమ్మాలపాడు విద్యార్థినులు



పలుదేవర్లపాడు క్రీడాకారుల వాలీబాల్ మ్యాచ్..



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హెచ్ఎం మల్లికార్జునరావు

సత్తెనపల్లి: తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం, వేదిక లేని క్రీడాకారులకు మంచి అవకాశమే 'ఆడుదాం-ఆంధ్ర' అని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి అన్నారు. పట్టణంలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 14వ సచివాలయం పరిధిలో శనివారం ఏ టీమ్, బీ టీమ్ మధ్య క్రికెట్ మ్యాచ్ హోరాహోరీగా జరిగింది. బీ టీమ్‌పై ఏ టీఎం విజయం సాధించింది. ఏ టీమ్ కెప్టెన్ లోకా మాధవ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకున్నాడు. బెస్ట్ బ్యాట్స్‌మెన్ మల్లి(41 పరుగులు)కి షీల్డ్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ షమ్మి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి, వారికి మంచి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం-ఆంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా 14వ సచివాలయం పరిధిలోని క్రికెట్ క్రీడాకారులకు 12వ వార్డు కౌన్సిలర్ లోక కల్యాణి స్పాన్సర్ చేసిన టీ షర్ట్‌లను పట్టణ సీఐ పి.ప్రభాకర్ అందజేశారు. ఆయా కార్యక్రమల్లో మహిళా పోలీస్ భవాని, పీడీలు రియాజ్, సుధారాణి, గోవర్ధిని, వినోద్, సుదర్శన్, అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం ....

గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం 'ఆడుదాం-ఆంధ్ర' క్రీడా పోటీలు నిర్వహిస్తోందని సత్తెనపల్లి ఎంపీడీవో జీవీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని 19 సచివాలయాల పరిధిలో శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. ధూళిపాళ్ల గ్రామంలో క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. వైఎస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, గ్రామ నోడల్ అధికారి జి.శ్రీనివాసరావు, పీడీలు, పీఈటీలు ఉన్నారు.

ఉత్సాహంగా బాలికల క్రికెట్ మ్యాచ్..

నకరికల్లు: బాలికల క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా'లో భాగంగా బాలికల క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. క్రీడా పోటీలను పర్యవేక్షించిన ఫిజికల్ డైరెక్టర్ చింతా పుల్లయ్య మాట్లాడుతూ గ్రామస్థాయి పోటీలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యువతలో క్రీడాస్ఫూర్తి

క్రోసూరు: ఆడుదాం -ఆంధ్రా ఆటల పోటీలు యువతకు క్రీడా స్ఫూర్తినిస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెలది అప్పారావు అన్నారు. శనివారం మండలంలోని అందుకూరు, క్రోసూరు గ్రామా సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఆటలను ఆయన సందర్శించారు. క్రీడాకారులతో కలిసి కన్వీనర్ అప్పారావు క్రికెట్ ఆడి, ఉత్సాహ పరిచారు. ఎంపీపీ పి.కోటయ్య, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి తదితరులున్నారు.

మాదిపాడు పాఠశాలలో..

అచ్చంపేట: మాదిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జరిగిన మాదిపాడు1- మాదిపాడు-2 జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను ఇన్‌చార్జి హెచ్ఎం మల్లికార్జునరావు ప్రారంభించారు. ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో మాదిపాడు-1 జట్టు విజయం సాధించింది. పీడీ ఆలపాటి సుజాత అంపైర్‌గా వ్యవహరించారు.

ఉత్సాహంగా సాగుతున్న పోటీలు

ముప్పాళ్ళ: ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శనివారం చాగంటివారిపాలెం, పలుదేవర్లపాడు గ్రామ సచివాలయాల పరిధిలోని క్రీడాకారులకు బాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరిగాయి. దమ్మాలపాడు సచివాలయం పరిధిలో బాడ్మింటన్ పోటీలు జరిగాయి. పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.ఎమ్.సుభాని, రాణి వ్యవహరించారు.

సత్తా చాటేందుకు మంచి అవకాశం



ఆటల పోటీల్లో సత్తా చాటేందుకు 'ఆడుదాం-ఆంధ్ర' వేదిక మంచి అవకాశాన్ని ఇస్తోంది. ప్రస్తుతం గ్రామ సచివాలయ స్థాయి పోటీల్లో ఆడుతున్నా. హోరాహోరాగి సాగుతున్న ఈ పోటీల్లో కచ్చితంగా ప్రతిభ చూపుతాననే విశ్వాసం ఉంది. మండల, జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతా.

– కుంభా శ్రీనివాసరావు, క్రికెట్ క్రీడాకారుడు, పెదమక్కెన.

క్రీడలకు ప్రోత్సాహం బాగుంది



యువతను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం-ఆంధ్ర' క్రీడలు నిర్వహించటం చాలా బాగుంది. గ్రామ సచివాలయ స్థాయిలో ఆటలాడేందుకు అవసరమైన క్రీడా పరికరాలను కూడా అందిస్తున్నారు. దీంతో క్రీడలపై మరింత ఆసక్తి చూపుతున్నాం. గెలుపే లక్ష్యంగా చేసుకుని క్రీడల్లో తలపడుతున్నా. సచివాలయ స్థాయిలో ప్రతిభ చూపి, మిగిలిన పోటీల్లో తలపడేందుకు అర్హత సాధిస్తాననే నమ్మకం ఉంది.

– తురుమెళ్ల తంబి, క్రికెట్ క్రీడాకారుడు, గర్నెపూడి.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు



డిక్లరేషన్ అందుకుంటున్న మద్ది వెంకటేశ్వరరావు


సత్తెనపల్లి: ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా వైఎస్సార్ సీపీ నాయకుడు మద్ది వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ నూతన అధ్యక్షుడి ఎన్నిక శుక్రవారం రాత్రి జరిగింది. సభా సమావేశానికి మాజీ అధ్యక్షుడు ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య అధ్యక్షత వహించారు. సభా నిర్వహణ గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు పెరుమాళ్ళ లక్ష్మీ శివన్నారాయణ చేపట్టారు. ఎన్నికల అధికారులుగా మాజీ అధ్యక్షుడు చందోలు శివ కృష్ణారావు, అధికార ప్రతినిధి బత్తుల మురళీ, రాష్ట్ర నాయకులు కట్టమూరి అప్పారావు, జిల్లా నాయకులు పోతుగంటి నరసింహారావు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా సత్తెనపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు హాజరయ్యారు. మద్ది వెంకటేశ్వరరావును రెండేళ్లకు ఏకగ్రీవంగా ఎన్నుకొని, సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, రాజకీయాలకు అతీతంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు కొత్త రామకృష్ణ, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు శింగరి మధుసూదనరావు, సంయుక్త కార్యదర్శి కొత్తూరి విశ్వేశ్వరరావు, కోశాధికారి కనమర్లపూడి సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్య సేవే ఆరోగ్యశ్రీ లక్ష్యం

క్రోసూరు: ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డా. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ సేవలను రూ.25 లక్షలకు పెంచినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు బాల అంకమ్మబాయి అన్నారు. ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను క్రోసూరు సచివాలయం-1 పరిధిలో ప్రజలకు శనివారం ఆమె అందజేశారు. సచివాలయ పరిధిలోని 570 మందికి ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.మహేష్, ఈఓపీఆర్డీ పి.శివరామయ్య, సెక్రటరీ నాయక్, సర్పంచ్ శ్రీమతి చందమామ, ఉప సర్పంచ్ మస్తాన్, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, ఎంపీపీ పి.కోటయ్య, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వెలది అప్పారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

నూతన సంవత్సర వేడుకలపై డీఎస్పీ ఆదినారాయణ



మాట్లాడుతున్న డీఎస్పీ ఆదినారాయణ, పక్కన సీఐలు

సత్తెనపల్లి: న్యూయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ హెచ్చరించారు. పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి ఒంటి గంటలోపే ముగించాలన్నారు. ఆ తర్వాత ఎలాంటి వేడుకలు అనుమతించబడవన్నారు. ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలు ఉంటాయని తెలిపారు. రహదారులు, పబ్లిక్ ప్రదేశాల్లో వేడుకలను అనుమతించేది లేదన్నారు. ప్రార్థన ప్రాంతాలు, ఆలయాల వద్ద ప్రత్యేక బందోబస్తు, గస్తీ నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. సౌండ్ బాక్స్‌లు, డీజేలు నిషేదమని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టు బడితే కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ద్విచక్రవాహనాల సైలెన్సర్‌లు తీసేసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి, కేసు నమోదు చేస్తామన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సన్నిహితులతో, కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. తల్లిదండ్రులు నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సత్తెనపల్లి టౌన్ సీఐ పి.ప్రభాకర్, అమరావతి సీఐ ఏవీ బ్రహ్మం, పెదకూరపాడు సీఐ కె.వీరాస్వామి ఉన్నారు.

నిబంధనలు అతిక్రమించకూడదు

నకరికల్లు: నూతన సంతవత్సర వేడుకలను నిబంధనలను అతిక్రమించకుండా జరుపుకోవాలని ఎస్ఐ ఎ.బాలకృష్ణ శనివారం సూచించారు. సోమవారం నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా పలు ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసివేసి పెద్ద ధ్వనితో డ్రైవ్ చేయవద్దన్నారు. దుకాణాలను వ్యాపారులు నిర్ణీత సమయానికి మూసివేయాలని సూచించారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

బెల్లంకొండ: నూతన సంవత్సర వేడుకలను యువత ఎటువంటి గొడవలు, అల్లర్లు లేకుండా జరుపుకోవాలని ఎస్ఐ కె.అమీర్ సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైన అవాంఛనీయ ఘటనలు జరిగితే అందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 31 న రాత్రి తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని తెలిపారు. గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు, పంచాయితీ అధికారులు అనుమతులు తీసుకోవాలని సూచించారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సీఎం జగన్ కృషి

మునగోడులో ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంబూరు



ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి: విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాగుండాలనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాణ్యమైన విద్య అందించటానికి నిరంతరం కృషి చేస్తున్నారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శనివారం మునగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు అంతర్జాతీయంగా సాంకేతిక పోటీని తట్టుకునేందుకు ఉచిత ట్యాబులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ట్యాబుకు రూ.33 వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. అలాగే మనబడి నాడు- నేడు ద్వారా పాఠశాలలను అభివద్ధి చేసి, మౌలిక వసతుల కల్పించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్నారు. అణగారిన వర్గాలకు కూడా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతరావు, వైఎస్సా ర్ సీపీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ బంకా విష్ణు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సలావుద్దీన్, పార్టీ నాయకుడు అళ్ళ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షాదీ ఖానా నిర్మాణ పనుల పరిశీలన

ధరణికోటలో షాదీఖానా నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. డీఎంఎఫ్ నిధులు రూ.35 లక్షలతో షాదీఖానా నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజవర్గంలోని ఐదు మండలాల్లో 14 షాదీ ఖానాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు. ఇందుకు సుమారు రూ.4.85 కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌లను, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే అమరావతి – బెల్లంకొండ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

జనం గుండెల్లో గూడుకట్టుకున్న సీఎం జగన్

- జనవరి నుంచి రూ. 3 వేల పింఛన్ పంపిణీ
- వైభవంగా వైఎసార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గుల పోటీలు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: గత ప్రభుత్వాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమం అందించి పేద ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గూడు కట్టుకున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సత్తెనపల్లి రూరల్ మండల ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. జనవరి 3 నుంచి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిలో, జనవరి 7 నుంచి 10వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ స్థాయిలో, జనవరి 12న నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పది వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి లభిస్తుందన్నారు. అలాగే ప్రతిభ చూపిన మహిళలకు గ్రామస్థాయిలో రూ.3 వేలు, మండల స్థాయిలో రూ.25 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.2 లక్షలు, ద్వితీయ బహుమతులు రూ.2 వేలు, రూ.15 వేలు, రూ.లక్ష అని, తృతీయ బహుమతులు గ్రామంలో రూ.వెయ్యి, మండలంలో రూ.10వేలు, నియోజకవర్గంలో రూ.50వేలు అని తెలిపారు. నాలుగో బహుమతిగా రూ.500లు, రూ.5వేలు, రూ.25 వేలు, ఐదో బహుమతిని కన్సోలేషన్ రూపంలో ఇస్తామన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకుడు పక్కాల సూరిబాబు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, కట్టా సాంబయ్య, మదమంచి రాంబాబు, కొర్లకుంట వెంకటేశ్వర్లు, జంగా చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి బొంతు వెంకట రెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జైపాల్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత జీవితంలో విశిష్ట సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి



మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డికి సత్కారం

సత్తెనపల్లి: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తమ జీవితంలో విశిష్ట సేవలు అందించడం అభినందనీయమని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పట్టణంలోని ఎన్జీవో హోం ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. 75 సంవత్సరాలు నిండిన 12 మంది పెన్షనర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు రామారావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రిటైర్ అయిన తర్వాత అలసిపోకుండా సంఘ సభ్యుల సేవలో సమాజ శ్రేయస్సుకు పెన్షనర్లు పాటుపడుతున్నారన్నారు. సన్మానం అందుకున్న 12 మందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా అధ్యక్షుడు మానం సుబ్బారావు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, రాష్ట్ర బాధ్యులు విక్టర్, ఏపీ ఎన్జీవోస్ సత్తెనపల్లి తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ పెండెం మణిరావు, సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడారు. కొండ్రు కోటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొండ్రు వెంకట్రావు రూ.50 వేలు, డాక్టర్ షకీలా శ్రీధర్ రూ.30 వేలు, మాజీ కౌన్సిలర్ బచ్చు మనోహర్ రూ.5 వేలు, బాలాజీ స్వీట్స్ అధినేత తెంటు బాలాజీ రూ. 5 వేలు పెన్షనర్స్ అసోసియేషన్‌కి విరాళాలు ఇచ్చారు. పెన్షనర్స్ అసోసియేషన్ భవనం ఖాళీ చేయించడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకుడు పక్కాల సూరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వరరెడ్డిని సత్కరించారు. అదనపు ప్రధాన కార్యదర్శి జక్కుల లక్ష్మీ నారాయణ, కోటగిరి పోతులూరయ్య, కైపు రంగారెడ్డి, కెబీఆర్‌జీ ప్రసాద్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో చేనేత హస్తకళ మేళా ప్రారంభం



సత్తెనపల్లి: దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేతలు, హస్త కళలు శ్రామిక జీవన సౌందర్యానికి ప్రతీకలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శ్రీ ఉషోదయ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ మేళాను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలు, హస్తకళా రూపాల ప్రదర్శనను ఏర్పాటు చేసి, విక్రయాలు జరపడం ద్వారా కళాకారుల జీవనోపాధి, వినియోగదారులకు వస్తు నాణ్యత, ధరల్లో లాభసాటిగా ఉంటుందన్నారు. వీటిని కొనుగోలు చేసి చేనేత, హస్తకళ కారులను ప్రోత్సహించాలన్నారు. శ్రీ ఉషోదయ సొసైటీ అధ్యక్షుడు కిషోర్, కార్యదర్శి సత్యనారాయణ, వైఎస్ఆర్ సీపీ మండలాధ్యక్షుడు పురుషోత్తమరావు, పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ ఉన్నారు.